# 3 పాఠాల వారీగా సాధించాల్సిన సామర్థ్యాలు

© SCERT not to be republished

భాషా విద్యా లక్ష్యాలను సాధించడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాప్రణాళికా పరిధి పత్రం 2011 భాషా విద్యాప్రమాణాలను తరగతి వారీగా నిర్ణయించింది. 4వ తరగతి స్థాయికి, 5వ తరగతి స్థాయికి తగిన ఇతివృత్తాలను పాఠ్యప్రణాళికలో పొందుపరచింది. 4వ, 5వ తరగతుల తెలుగు పాఠ్యపుస్తకాలలో ఇచ్చిన పాఠాల వివరాలు, వాటి ఇతి వృత్తాలు, వాటిద్వారా పిల్లలు సాధించాల్సిన సామర్థ్యాల వివరాలు కింది పట్టికలలో చూడండి.

**పాఠాల ఇతివృత్తాలు ఏమిటి? ఏయే పాఠాల ద్వారా ఏయే సామర్థ్యాలు సాధించబడాలి?**

### 4వ తరగతి పాఠాల వారీగా సాధించాల్సిన సామర్థ్యాలు

| క్ర.సం | పాఠం పేరు, ప్రక్రియ | ఉద్దేశం / నేపథ్యం, ఇతివత్తం | సాధించాల్సిన సామర్థ్యాలు |
|---|---|---|---|
| 1. | వర్షాలు (గేయం) | • ప్రకృతి<br>• ప్రకృతి లోని అందాలను ఆస్వాదించడం పులకరించి, ఆనందించడం. | ♦ గేయాన్ని రాగయుక్తంగా పాడగలగాలి. వర్షం గురించి మాట్లాడగలగాలి.<br>♦ గేయం ఆధారంగా ప్రశ్నలకు జవాబులు రాయగలగాలి.<br>♦ వర్షాలను గురించి సొంత మాటల్లో రాయగలగాలి. |
| ♦ | పడవలు చేద్దాం (గేయం) (చదువు - ఆనందించు) | • ఆసక్తిని కలిగించడం<br>• పిల్లల ఆసక్తులను వెలికి తీయడం<br>• అందుబాటులో ఉన్న వనరులు ఉపయోగించడం | ♦ గేయాన్ని స్పష్టంగా ఉచ్చారణ దోషం లేకుండా రాగ యుక్తంగా పాడగలగాలి.<br>♦ గేయ భావాన్ని సొంతమాటల్లో చెప్పగలగాలి. |

| క్ర.సం | పాఠం పేరు, ప్రక్రియ | ఉద్దేశం / నేపథ్యం, ఇతివృత్తం | సాధించాల్సిన సామర్థ్యాలు |
|---|---|---|---|
| 2. | సూదికథ (కథ) | • హాస్య కథ<br>• పిల్లల్లో పఠనాసక్తిని వినోదాన్ని కలిగించడం<br>• 'సూదికథ' "పరమానందయ్య శిష్యులకథలు" నుండి గ్రహింపబడినది. | ♦ కథను సొంత మాటల్లో చెప్పగలగాలి, పొడగించగలగాలి.<br>♦ కథను ధారాళంగా చదవగలగాలి, చదువుటలో తప్పొప్పులు గుర్తించగలగాలి.<br>♦ పరమానందయ్య శిష్యుల గురించి సొంత మాటల్లో రాయగలగాలి.<br>♦ సూదికథను సంభాషణ రూపంలో రాయగలగాలి. |
| 3. | బాల తిమ్మరుసు (కథ) | • సృజనాత్మకత<br>• పిల్లలోని సృజనాత్మక శక్తులను వెలికి తీయుట | ♦ కథను సొంత మాటల్లో చెప్పగలగాలి. సాధ్యమయ్యే పనులు సాధ్యంకాని పనులేవో చెప్పగలగాలి.<br>♦ కథను ధారాళంగా చదవగలగాలి. చదివిన దానికి ప్రశ్నలు రాయగలగాలి.<br>♦ తిమ్మరుసు గురించి సొంతమాటల్లో రాయగలగాలి.<br>♦ సంభాషణలు ఊహించి రాయగలగాలి. |
| 4. | చిన్నారి కల (కథనం) | • పర్యావరణం<br>• పిల్లల ఊహాశక్తిని పెంపొందించుట, పర్యావరణ కాలుష్యం పై జాగృతి కల్గించడం.<br>• పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కల్పించడం. | ♦ పాఠంలోని విషయాల ఆధారంగా వర్ణిస్తూ లేదా వివరిస్తూ మాట్లాడగలగాలి.<br>♦ పాఠాన్ని ధారాళంగా చదవగలగాలి. పట్టికను నింపగలగాలి.<br>♦ తాను చేసే మంచి పనుల గురించి సొంత మాటల్లో రాయగలగాలి.<br>♦ పక్షులకూ, ప్రజ్ఞకు మధ్య జరిగిన సంభాషణలను ఊహించి రాయగలగాలి. |
| ♦ | కవికోకిల సరోజిని నాయుడు (వ్యాసం) (చదువు - ఆనందించు.) | • దేశనాయకుల జీవిత విశేషాలు<br>• స్ఫూర్తి | ♦ ధారాళంగా చదవగలగాలి.<br>♦ భావం అర్థం చేసుకోగలగాలి. సొంతంగా చెప్పగలగాలి. |
| 5. | జాతీయజెండా (గేయం) | • దేశభక్తి పెంపొందించడం<br>• జాతీయ జెండా ప్రాశస్త్యాన్ని, ఔన్నత్యాన్ని తెలుపడం. | ♦ గేయాన్ని రాగ, భావ యుక్తంగా పాడగలగాలి.<br>♦ గేయాన్ని ధారాళంగా చదవగలగాలి.<br>♦ సారాంశాన్ని సొంత మాటల్లో రాయగలగాలి.<br>♦ ఆధారాలతో గేయాన్ని పొడిగించి రాయగలగాలి. |

© SCERT not to be republished

| క్ర.సం | పాఠం పేరు, ప్రక్రియ | ఉద్దేశం / నేపథ్యం, ఇతివృత్తం | సాధించాల్సిన సామర్థ్యాలు |
|---|---|---|---|
| 6. | వినాయకచవితి (వ్యాసం) | • సంస్కృతి, సంప్రదాయాలను తెలుసుకోవడం.<br>• పండుగ ప్రత్యేకత తెల్పడం. | ♦ తనకు తెలిసిన పండుగలు జరుపుకునే విధానాన్ని చెప్పగలగాలి.<br>♦ చదివిన అంశం ఆధారంగా కారణాలు రాయగలగాలి. విషయానికి చెందిన పేరాలను గుర్తించగలగాలి.<br>♦ వినాయక చవితి పండుగ గురించి సొంతమాటల్లో రాయగలగాలి.<br>♦ మట్టితో వినాయకుని బొమ్మ చేసి రంగులు వేయగలగాలి. |
| ♦ | రంజాన్ (వ్యాసం) (చదువు ఆనందించు) | • పఠనాసక్తిని పెంపొందించడం.<br>• భిన్నమతాల సంస్కృతి, సంప్రదాయం, పండుగ ప్రాశస్త్యం తెల్పడం | ♦ ధారాళంగా చదవగలగాలి. భావం అర్థంచేసుకోగలగాలి. |
| 7. | ఆణిముత్యాలు (పద్యాలు) | • విలువలు<br>• నైతిక విలువలు పెంపొందింపచేయడం | ♦ పద్యాలను రాగ, భావయుక్తంగా పాడగలగాలి.<br>♦ పద్యాల భావాలను సొంత మాటల్లో చెప్పగలగాలి.<br>♦ స్నేహితుని గురించి రాయగలగాలి.<br>♦ పద్యాల భావాలకు తగిన కథను రాయగలగాలి. |
| 8. | ఎలుక విందు (గేయ కథ) | • భాషాభిరుచి<br>• హాస్యం<br>• పిల్లలను ఆనందింప చేయడం. | ♦ గేయాన్ని లయబద్ధంగా రాగంతో పాడగలగాలి, కథను సొంతమాటల్లో చెప్పగలగాలి.<br>♦ గేయాన్ని ధారాళంగా చదవగలగాలి. భావాలకు తగిన వాక్యాలను గుర్తించగలగాలి.<br>♦ గేయకథను సొంత మాటల్లో రాయగలగాలి.<br>♦ తొడుగులు (మాస్కులు) తయారు చేసుకొని గేయకథను నాటకీకరణ చేయగలగాలి. |
| ♦ | తెలుగు సంవత్సరాలు (వ్యాసం) (చదువు ఆనందించు) | • సంస్కృతి<br>• తెలుగు సంవత్సరాలు తెలుసుకోవడం | ♦ ధారాళంగా చదవగలగాలి.<br>♦ ఉచ్చారణ దోషరహితంగా చదవగల్గాలి. |

© SCERT not to be republished

| క్ర.సం | పాఠం పేరు, ప్రక్రియ | ఉద్దేశం / నేపథ్యం, ఇతివృత్తం | సాధించాల్సిన సామర్థ్యాలు |
|---|---|---|---|
| 9. | చిలుక సందేశం<br>(గేయం) | • జీవవైవిధ్యం<br>• జీవులను కాపాడడం<br>• వృక్ష సంపద పెంచడం | ♦ గేయాన్ని లయబద్ధంగా పాడగలగాలి.<br>♦ గేయాన్ని ధారాళంగా చదవగలగాలి. ఇచ్చిన పదాలు వేటిగురించి చెబుతున్నాయో రాయగలగాలి.<br>♦ గేయసారాంశాన్ని సొంతమాటల్లో రాయగలగాలి.<br>♦ గేయాన్ని నాటకీకరణ చేయగలగాలి. చిలుక బొమ్మను గీసి కవిత రాయగలగాలి. |
| ♦ | చిన్ని కృష్ణుడు (కథ)<br>(చదువు – ఆనందించు) | • ఇతిహాసం<br>• పఠనాసక్తిని పెంపొందించడం | ♦ ధారాళంగా చదవగలగాలి.<br>♦ భావం అర్థం చేసుకోగలగాలి.<br>♦ పురాణ కథను సొంతమాటల్లో చెప్పగలగాలి. |
| 10. | రైతు తెలివి<br>(కథ) | • సమయస్ఫూర్తి<br>• భాషాభిరుచి పెంపొందించడం.<br>• జాతీయాలు, సామెతలు సమయస్ఫూర్తితో సందర్భానుసారంగా ఉపయోగించడం. | ♦ రైతు తెలివి కథను సొంతమాటల్లో చెప్పగలగాలి.<br>♦ పాఠాన్ని ధారాళంగా చదవగలగాలి. పాత్రల స్వభావాన్ని గురించి రాయగలగాలి.<br>♦ రైతు తెలివి కథను సొంత మాటల్లో రాయగలగాలి.<br>♦ జాతీయాలు, సామెతలు ఉపయోగిస్తూ కథను రాయగలగాలి. |
| 11. | మారిన అలవాటు<br>(కథనం) | • పిల్లల స్వభావం<br>• వ్యక్తిత్వ నిర్మాణం<br>• సున్నితత్త్వ లక్షణాలు పెంపొందించుకోవడం<br>• తమ ప్రవర్తనలలోని లోపాలను సరిదిద్దుకోవడం | ♦ విద్యార్థి తన గురించి తాను సొంతంగా చెప్పగలగాలి.<br>♦ పాఠాన్ని ధారాళంగా చదవగలగాలి. తాను పాటించే మంచి అలవాట్లను గుర్తించగలగాలి.<br>♦ గోపిగురించి, తనలోని మంచి, చెడు అలవాట్లను గురించి సొంతంగా రాయగలగాలి.<br>♦ సూచించిన హావభావాలను గీయగలగాలి. చిత్రాలను గురించి నవ్వు కలిగించేలా వాక్యాలు రాయగలగాలి. |

©SCERT not to be republished

| క్ర.సం | పాఠం పేరు, ప్రక్రియ | ఉద్దేశం / నేపథ్యం, ఇతివృత్తం | సాధించాల్సిన సామర్థ్యాలు |
|---|---|---|---|
| 12. | ఎవరు బాధ్యులు? (సంభాషణ) | • సామాజిక స్పృహ<br>• ప్రకృతి వనరులను, జీవరాశిని సంరక్షించుకోవడం | ♦ పాఠంలోని పాత్రల గురించి సొంతమాటల్లో చెప్పగలగాలి.<br>♦ పాఠంలోని సంభాషణలను ధారాళంగా చదవగలగాలి. సంఘటనలు, ఫలితాలు రాయగలగాలి.<br>♦ సామెతలను వివరించి సొంత మాటల్లో రాయగలగాలి.<br>♦ చెట్లను పెంచడం, విద్యుత్తు పొదుపు, రోడ్డు, పక్షులపై నినాదాలు రాయగలగాలి. |
| 13. | చక్రాల కుర్చీ (కథనం) | • వికలాంగుల మనోభావాలు తెల్సుకోవడం<br>• వికలాంగుల పట్ల సున్నితత్త్వం కలిగి ఉండాలి. వారిని అందరితోపాటు సమానంగా చూడగలగాలి. | ♦ చక్రాలకుర్చీ కథను సొంతమాటల్లో చెప్పగలగాలి.<br>♦ కథను ధారాళంగా చదవగలగాలి. సునీత రోజువారి కార్యక్రమాన్ని రాయగలగాలి.<br>♦ సునీత గురించి సొంతంగా రాయగలగాలి.<br>♦ సునీతకు దుకాణదారుకు మధ్య సంభాషణ రాయగలగాలి. |
| 14. | బొమ్మగుర్రం (కథ) | • పిల్లల స్వభావం<br>• ఇష్టమైన వాటిని ఇతరులతో పంచుకోవడంలో ఉన్న ఆనందం మరి దేనిలోనూ లేదని తెలుపడం. | ♦ రామి కథను సొంత మాటల్లో చెప్పగలగాలి.<br>♦ బొమ్మగుర్రం కథను ధారాళంగా చదవగలగాలి, ఇచ్చిన వాక్యాలకు కారణాలు చెప్పగలగాలి.<br>♦ రామిగురించి సొంతమాటల్లో రాయగలగాలి.<br>♦ మట్టితో బొమ్మలు చేసి ఎలా తయారుచేశారో చెప్పగలగాలి.<br>♦ సూచనల ఆధారంగా బొమ్మలు గీయగలగాలి. వాటి గురించి చెప్పగలగాలి. |

© SCERT not to be republished

| క్ర.సం | పాఠం పేరు, ప్రక్రియ | ఉద్దేశం / నేపథ్యం, ఇతివృత్తం | సాధించాల్సిన సామర్థ్యాలు |
|---|---|---|---|
| 15. | పల్లె చిత్రం (కథనం) | • పిల్లల శక్తులు, కళలు.<br>• పిల్లల్లో దాగియున్న అంతర్గత నైపుణ్యాలను గుర్తించడం, వాటిని పెంపొందించడం. | ♦ పల్లె చిత్రం కథను సొంతమాటల్లో చెప్పగలగాలి. సక్రూలో నచ్చిన గుణాలను గురించి చెప్పగలగాలి.<br>♦ కథను ధారాళంగా చదవగలగాలి. దేని తరవాత ఏమి జరిగిందో చెప్పగలగాలి.<br>♦ సక్రూ గురించి సొంతమాటల్లో రాయగలగాలి.<br>♦ సూచనలకు తగిన చిత్రాన్ని గీసి, రంగులు వేసి దాని గురించి రాయగలగాలి. |
| ♦ | చిత్రకళ (వ్యాసం) (చదువు – ఆనందించు) | • కళలు<br>• చిత్రకళ గురించి తెలుసుకోవడం | ♦ ధారాళంగా స్పష్టంగా చదవగలగాలి.<br>♦ భావం అర్థం చేసుకోగలగాలి. |
| 16. | మాటల ప్రయాణం (కథనం) | • సమాజం<br>• సామాజిక సంస్థలు అందించేసేవలు తెలుసుకొనుట. | ♦ తపాలా కార్యాలయంద్వారా పొందే సేవల గురించి చెప్పగలగాలి.<br>♦ పాఠాన్ని ధారాళంగా చదవగలగాలి. ప్రశ్నలకు జవాబులు రాయగలగాలి.<br>♦ తపాలా వ్యవస్థను గురించి, మనం పొందే సేవలగురించి సొంతమాటల్లో రాయగలగాలి.<br>♦ పాఠశాల సమస్యల గురించి ప్రధానోపాధ్యాయులకు ఉత్తరం రాయగలగాలి. |

© SCERT not to be republished

## 5వ తరగతి

### పాఠాల వారీగా సాధించాల్సిన సామర్థ్యాలు

| క్ర.సం | పాఠం పేరు, ప్రక్రియ | ఉద్దేశం / నేపథ్యం, ఇతివృత్తం | సాధించాల్సిన సామర్థ్యాలు |
|---|---|---|---|
| 1. | స్వతంత్రోత్సవం (గేయం) | • దేశభక్తి<br>• దేశభక్తి భావాన్ని పెంపొందించడం. | ♦ గేయాన్ని రాగంతో పాడగలగాలి. అభినయం చేయగలగాలి.<br>♦ పాఠాన్ని భావయుక్తంగా చదవగలగాలి. ప్రశ్నలకు జవాబులు రాయగలగాలి.<br>♦ గేయ సారాంశాన్ని సొంతమాటల్లో రాయగలగాలి.<br>♦ చిత్రం గీసి రంగులు వేసి దాని గురించి రాయగలగాలి. |
| ♦ | తెలివైన జవాబు (కథ) (చదువు – ఆనందించు) | • సృజనాత్మకత | ♦ స్పష్టంగా, ధారాళంగా చదవగలగాలి.<br>♦ భావం అర్థం చేసుకోగలగాలి. |
| 2. | సహవాసం (కథనం) | • మానవ సంబంధాలు<br>• సజ్జనుల సహవాసంతో కలిగే ప్రయోజనం. | ♦ 'సహవాసం' కథను సొంతమాటల్లో చెప్పగలగాలి.<br>♦ పాఠంలో సామెతలు, జాతీయాలు గుర్తించగలగాలి, ఎవరెవరు ఎలాంటివారో రాయగలగాలి.<br>♦ వ్యక్తులస్వభావాలు పోల్చి సొంత మాటల్లో రాయగలగాలి.<br>♦ వ్యక్తుల స్వభావాలు పోల్చి సొంత మాటల్లో రాయగలగాలి.<br>♦ గ్రీటింగ్ కార్డులు తయారు చేసి శుభాకాంక్షలు తెలుపగలగాలి. |
| 3. | త్రిలింగాలు (వ్యాసం) | • దర్శనీయస్థలాలు<br>• వివిధ ప్రాంతాల ప్రాశస్త్యాన్ని తెలుసుకోవడం. | ♦ త్రిలింగక్షేత్రాల గురించి సొంత మాటల్లో చెప్పగలగాలి.<br>♦ పాఠాన్ని చదివి ప్రాంతాల వివరాలను పట్టికలో రాయాలి.<br>♦ త్రిలింగక్షేత్రాల్లో తాను చూసిన క్షేత్రం గురించి లేదా చూసిన మరో ప్రదేశం గురించి సొంత మాటల్లో రాయగలగాలి.<br>♦ గేయాన్ని పొడిగించి రాయగలగాలి. |

© SCERT not to be republished

| క్ర.సం | పాఠం పేరు, ప్రక్రియ | ఉద్దేశం / నేపథ్యం, ఇతివృత్తం | సాధించాల్సిన సామర్థ్యాలు |
|---|---|---|---|
| 4. | మాతోట (గేయం) | • పర్యావరణం<br>• ప్రకృతిపై ప్రేమ, ఆరాధన పెంపొందించుకోవడం.<br>• పర్యావరణ పరిరక్షణ | ♦ గేయాన్ని రాగయుక్తంగా పాడగలగాలి. సమర్ధిస్తూ మాట్లాడగలగాలి.<br>♦ గేయాన్ని ధారాళంగా చదవగలగాలి, ప్రాస పదాలను, భావానికి సంబంధించిన పాదాలను గేయంలో గుర్తించగలగాలి.<br>♦ గేయ సారాంశాన్ని సొంత మాటల్లో రాయగలగాలి.<br>♦ తోట అందాలను గురించి కవిత / గేయం రాయగలగాలి. |
| ♦ | శిబి చక్రవర్తి (కథ) (చదువు – ఆనందించు) | • మానవీయ విలువలు | ♦ స్పష్టంగా, ధారాళంగా చదవగలగాలి.<br>♦ కథలోని మానవతావిలువలను అర్థం చేసుకోగలగాలి. |
| 5. | గోపీడప్పు కథ (కథ) | • పిల్లలస్వభావం<br>• పిల్లలు స్వచ్ఛమైన, కపటం కల్మషంలేని స్వభావం కలిగి ఉంటారు, వారి నేపథ్యాన్ని అర్థం చేసుకోవడం. | ♦ గోపి డప్పు కథను సొంత మాటల్లో చెప్పగలగాలి.<br>♦ పాఠంలో ఎవరు, ఎవరితో ఏమన్నారో గుర్తించగలగాలి. పాఠంలోని ముఖ్యమైన సంఘటనలను గుర్తించగలగాలి.<br>♦ గోపి గురించి సొంతమాటల్లో రాయగలగాలి. కథను పొడిగించగలగాలి.<br>♦ సంఘటనకు సంభాషణలు రాయగలగాలి. డప్పు తయారుచేసి దాన్ని కొడుతూ పాట పాడగలగాలి. |
| 6. | అన్నం (వ్యాసం) | • శాస్త్రీయత<br>• అన్నం విలువ, రైతువిలువ, పంట పండించడంలోని వ్యయప్రయాసల్లోని శాస్త్రీయతను తెలుసుకోవడం. | ♦ తన అనుభూతులను సొంత మాటల్లో చెప్పగలగాలి.<br>♦ పాఠం ఆధారంగా వరి పండించే విధానాన్ని క్రమపద్ధతిలో రాయగలగాలి.<br>♦ వరి పండించే విధానాన్ని, రైతు గొప్పదనం గురించి సొంత మాటల్లో రాయగలదాలి.<br>♦ ఆహారం, వృథా చేయకూడదని నినాదాలు రాయగలగాలి. |

© SCERT not to be republished

| క్ర.సం | పాఠం పేరు, ప్రక్రియ | ఉద్దేశం / నేపథ్యం, ఇతివృత్తం | సాధించాల్సిన సామర్థ్యాలు |
|---|---|---|---|
| 7. | జెండావెంకయ్య (వ్యాసం) | • దేశభక్తి<br>• స్ఫూర్తి, విలువలు<br>• దేశ నాయకులనుండి స్ఫూర్తి పొందడం<br>• జాతీయజెండా విలువ తెలుసుకోవడం | ♦ జాతీయ జెండాగురించి, జెండా ఎప్పుడెప్పుడు ఎగురవేస్తారో చెప్పగలగాలి.<br>♦ పాఠంచదివి ఏ సంవత్సరంలో ఏ సంఘటన జరిగిందో పట్టిక తయారు చేయగలగాలి.<br>♦ పింగళి వెంకయ్యగారి గురించి, జెండాగురించి సొంతమాటల్లో రాయగలగాలి.<br>♦ ఆహ్వానపత్రికలు తయారు చేయగలగాలి. |
| 8. | మనసుంటే మార్గం ఉంది (లేఖ) | • వికలాంగుల ఆత్మగౌరవం<br>• వారిలో ఉండే నైపుణ్యాలు, పట్టుదల గురించి తెలుసుకోవడం | ♦ జ్యోత్స్న గురించి సొంతమాటల్లో చెప్పగలగాలి.<br>♦ లేఖల్లోని భావాన్ని గ్రహిస్తూ ధారాళంగా చదవగలగాలి.<br>♦ జ్యోత్స్నలాగా పట్టుదలతో తాను సాధించాలనుకున్న విషయాలను సొంతమాటల్లో రాయగలగాలి.<br>♦ తన అనుభూతులను తెలుపుతూ జ్యోత్స్నకు లేఖ రాయగలగాలి. |
| ♦ | సూక్ష్మబుద్ధి (కథ) (చదువు - ఆనందించు) | • పరిశీలనాశక్తి | ♦ విరామచిహ్నాలు పాటిస్తూ స్పష్టంగా చదవగలగాలి.<br>♦ కథను అర్థం చేసుకొని ఆనందించగలగాలి, ప్రశంసించగలగాలి. |
| 9. | సీతాకోక చిలుకలు (గేయకథ) | • జీవవైవిధ్యం<br>• జీవరాశిని కాపాడడం | ♦ గేయాన్ని రాగంతో పాడగలగాలి. అభినయం చేయగలగాలి.<br>♦ గేయాన్ని లయబద్ధంగా చదవగలగాలి.<br>♦ సీతాకోక చిలుకలను కవి వేటితో పోల్చారో చెప్పగలగాలి.<br>♦ సీతాకోకచిలుకల గురించి సొంత మాటల్లో రాయగలగాలి.<br>♦ గేయంలోని పదాల ఆధారంగా మరో గేయం / కవితను రాయగలగాలి. |

© SCERT not to be republished

| క్ర.సం | పాఠం పేరు, ప్రక్రియ | ఉద్దేశం / నేపథ్యం, ఇతివృత్తం | సాధించాల్సిన సామర్థ్యాలు |
|---|---|---|---|
| ♦ | ఎండ (గేయం) (చదువు – ఆనందించు) | • ప్రకృతి<br>• భాషాభిరుచి పెంపొందించడం | ♦ గేయాన్ని ధారాళంగా చదవగలగాలి. రాగయుక్తంగా పాడగలగాలి. |
| 10. | నీడఖరీదు (కథ) | • హాస్యం<br>• పిల్లలను హాస్య సన్నివేశాలతో ఆనందింపజేయడం<br>• పఠనాసక్తిని, వినోదాన్ని కలిగించడం. | ♦ కథను సొంతమాటల్లో చెప్పగలగాలి.<br>♦ పాఠాన్ని ధారాళంగా చదవగలగాలి.<br>♦ వ్యక్తుల స్వభావాన్ని తెలిపే వాక్యాలను పాఠంలో గుర్తించగలగాలి.<br>♦ కథను సొంతమాటల్లో రాయగలగాలి.<br>♦ సన్నివేశ చిత్రంగీసి రంగులు వేయగలగాలి. దాని గురించి రాయగలగాలి. |
| 11. | ప్రయత్నిస్తే (కథనం) | • పిల్లల శక్తిసామర్థ్యాలు<br>• ప్రయత్నమనేది చాలా ముఖ్యమైనది<br>• పాల్గొనడం వల్ల కలిగే ప్రయోజనాన్ని తెలియజేయడం. | ♦ ఎగ్జిబిషన్ గురించి సొంతమాటల్లో చెప్పగలగాలి.<br>♦ పాఠంలో ఏపేరాలో ఏముందో చెప్పగలగాలి.<br>♦ అనుకున్నది సాధించడానికి ఏం చేయాలో సొంతమాటల్లో రాయగలగాలి.<br>♦ ఇచ్చిన ఆధారాలతో పోస్టరును తయారు చేయగలగాలి. |
| 12. | సంక్రాంతి (వ్యాసం) | • సంస్కృతి<br>• సంప్రదాయాలు<br>• మనం పండుగలను జరుపుకొనే విధానాన్ని గురించి తెలుసుకోవడం. | ♦ సంక్రాంతి పండుగగురించి చెప్పగలగాలి.<br>♦ పేరాకు శీర్షిక రాయగలగాలి.<br>♦ సంక్రాంతి పండుగ ప్రాధాన్యం గురించి సొంతమాటల్లో రాయగలగాలి.<br>♦ ఇచ్చిన ఆధారాలతో ప్రసంగ వ్యాసం రాయగలగాలి. |
| ♦ | క్రిస్మస్ (వ్యాసం) (చదువు – ఆనందించు) | • సంస్కృతి<br>• పండుగలు | ♦ ధారాళంగా చదవగలగాలి. భావం అవగాహన చేసుకోగలగాలి, చెప్పగలగాలి. |

© SCERT not to be republished

| క్ర.సం | పాఠం పేరు, ప్రక్రియ | ఉద్దేశం / నేపథ్యం, ఇతివృత్తం | సాధించాల్సిన సామర్థ్యాలు |
|---|---|---|---|
| 13. | రామన్న కథ (కథనం) | • సహజ సంపదను, సహజ వనరులను కాలుష్యం నుండి కాపాడుకోవడం<br>• తమచుట్టూ జరుగుతున్న విషయాలపై స్పందించి ప్రశ్నించడం | ♦ రామన్న గురించి, మురికి వాడల్లోని సమస్యలను గురించి సొంతమాటల్లో చెప్పగలగాలి.<br>♦ పాఠంలో రామన్న ఆలోచనలను ప్రశ్నలను గుర్తించగలగాలి.<br>♦ పల్లె, పట్నం మధ్య తేడాలను గుర్తించి, రామన్న గురించి సొంతమాటల్లో రాయగలగాలి.<br>♦ కాలుష్యభూతం బొమ్మగీసి దాని గురించి రాయగలగాలి. |
| 14. | నేను మీ ప్రియనేస్తాన్ని (ఆత్మకథ) | • పఠనాభిలాష<br>• పఠనాసక్తిని పెంపొందించడం | ♦ పుస్తకంలోని విషయాలను సొంత మాటల్లో చెప్పగలగాలి.<br>♦ పాఠాన్ని ధారాళంగా చదవగలగాలి. ఇచ్చిన విషయాలకుచెందిన వివరాలను పాఠంలో గుర్తించగలగాలి.<br>♦ పుస్తకాల ప్రాధాన్యత, గొప్పదనం గురించి సొంత మాటల్లో రాయగలగాలి.<br>♦ ఎంచుకున్న అంశాలకు ఆత్మకథ రాయగలగాలి. |
| 15. | వృథా చేయం (సంభాషణ) | • సామాజిక స్పృహ<br>• వనరులను పొదుపుగా వాడకం గురించి అవగాహన పొందడం. | ♦ పోస్టర్ల గురించి, విద్యుత్తు వినియోగంలో పొదుపు గురించి చెప్పగలగాలి.<br>♦ పాఠాన్ని ధారాళంగా చదవగలగాలి.<br>♦ ఎవరు ఎవరితో ఏమన్నారో చెప్పగలగాలి.<br>♦ మొక్కలు నాటడంపై పోస్టరును తయారుచేసి ప్రదర్శించగలగాలి.<br>♦ నీటి పొదుపుపై పోస్టరు తయారు చేయగలగాలి. |

© SCERT not to be republished

| క్ర.సం | పాఠం పేరు, ప్రక్రియ | ఉద్దేశం / నేపథ్యం, ఇతివృత్తం | సాధించాల్సిన సామర్థ్యాలు |
|---|---|---|---|
| 16. | శతక పద్యాలు | • విలువలు<br>• నైతిక విలువలు పెంపొందించడం. | ♦ పద్యాలను రాగ, భావ యుక్తంగా చెప్పగలగాలి.<br>♦ పద్యాలను భావాలను చదువగలగాలి. ప్రశ్నలకు జవాబులు రాయగలగాలి.<br>♦ పద్యభావాల ఆధారంగా సొంతమాటల్లో జవాబు రాయగలగాలి.<br>♦ పద్య భావాలకు తగిన కథను రాయగలగాలి. |
| ♦ | అన్నదమ్ముల కథ<br>(కథ)<br>(చదువు ఆనందించు) | • సమయస్ఫూర్తి<br>• తెలివిగా వ్యవహరించడంపై దృష్టిపెట్టడం | ♦ ధారాళంగా చదవగలగాలి.<br>♦ భావాన్ని అర్థంచేసుకొని ఆనందించగలగాలి, ప్రశంసించగలగాలి. |

పాఠాల వారీగా సాధించాల్సిన సామర్థ్యాలు తెలుసుకున్నారు కదా! వీటిని సాధించడానికి పాఠాల వారీగా ప్రణాళికను రూపొందించుకోవాలి. వీటి ఆధారంగా బోధనాభ్యసన ప్రక్రియల నిర్వహణ జరగాలి.

ప్రతి పాఠం ప్రారంభించడానికి ముందు సాధించాల్సిన సామర్థ్యాల గురించి ఆలోచించుకోవాలి. పాఠం పూర్తైన పిదప ఇవి సాధించబడ్డాయో లేదో తెలుసుకోవలసి ఉంటుంది. ఇందుకనుగుణంగా నూతన పాఠ్యపుస్తకాలు ఉన్నాయి. వీటికి సంబంధించి ప్రణాళికల గురించి తదుపరి యూనిట్‌లో తెలుసుకుందాం.

***భాష – ఆలోచన :***

*భాష ముందా? ఆలోచన ముందా? అను ప్రశ్న వాస్తవానికి కఠినమైనది. భాష మరియు ఆలోచనలు ఓ విధంగా వైయక్తికాలు మరియు ఒకదానిని ఒకటి ప్రభావితం చేస్తాయి. భాషలేని ఆలోచనను మనం ఊహించగలమా? శిశువుల ఉద్వేగ పార్శ్వాలను భాష స్పర్శిస్తుంది. వాటిని క్రియాశీలం (activate) చేస్తుంది. అలా వ్యక్తి ఆలోచించడానికి, దానికి అనుగుణంగా ఏదో ఒకటి చేయడానికి, సామాజిక సందర్భంలో జీవితాన్ని గడపడానికి భాష తోడ్పడుతుంది. ఆలోచన భాషను చైతన్యశీలిగా చేస్తుంది.*

***– భాష మరియు భాషా బోధన ఆధార పత్రం – 2011***

©SCERT not to be republished